కుంటాల : అందకూర్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

భైంసాలో..

లక్ష్మణచాంద : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ అడ్వాల పద్మ

అంబేద్కర్‌కు ఘన నివాళి

నిర్మల్ టౌన్, డిసెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ట్యాంక్‌బండ్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ సమీకృత భవనంలో డీఆర్డీవో కార్యాలయంలో డీఆర్డీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు సుధాకర్, శ్రీనివాస్, ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. నిర్మల్‌బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. నాయకులు మల్లారెడ్డి, లింగయ్య, రమణ, తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు.

నిర్మల్‌టౌన్ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

అంబేద్కర్ బాటలో నడవాలి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 6 : ప్రతి ఒక్కరూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంజ్రత్ ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ, కౌన్సిలర్ చాహుస్, నల్లూరి పోశెట్టి, పురడి శ్రీకాంత్, నాయకులు బొడ్డు లక్ష్మణ్, రాజేశ్వర్, రాఘవ దేవేందర్, శివ భూపతి, సంజీవ్ తదితరులున్నారు. నిర్మల్‌లోని డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ బీం రావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు పీజీ రెడ్డి, రవి కుమార్, రమాకాంత్ గౌడ్, రవీందర్, అఫ్రిన్, నాగేశ్వర్, పవన్, అతిక్, రజిత, ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్ డిసెంబర్ 6 : దిలావర్‌పూర్‌తో పాటు న్యూ లోలం, సిర్గాపూర్, బన్సపల్లి, కాల్వ గ్రామాల్లో బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్‌లు వీరేశ్‌కుమార్, గంగారెడ్డి, జడ్పీటీసీ రమణారెడ్డి, ముత్యం రెడ్డి, కృష్ణ, దనే నర్సయ్య, సప్పల రవి, సప్పల నర్సయ్య, అభి, మహేశ్, రషీద్, సజ్జు పాల్గొన్నారు.

సారంగాపూర్‌లో..

సారంగాపూర్, నవంబర్ 6 : ఆయా గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ వెంకటరమణా రెడ్డి, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పిల్లి నాగయ్య, సామాజిక కార్యకర్త నక్కరాజన్న, అంబేద్కర్ సంఘం నాయకులు కొంతం మురళీధర్, రవీన్, దినేశ్, హర్షవర్ధన్, రాజు, పవన్ కల్యాణ్, ముత్యం, సాయన్న, రజినీకాంత్, హరి తేజ, భాస్కర్, వికాస్, రాజేందర్, వీడీసీ అధ్యక్షుడు కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు

నిర్మల్‌అర్బన్ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భైంసాలో..

భైంసా, డిసెంబర్ 6 : భైంసాలో బుధవారం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని అంబేద్కర్ విగ్రహ కమిటీ, బుద్ధిస్టు సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ సమీపం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ప్రసన్నజిత్ ఆగ్రే, శంకర్ చంద్రే, గంగాధర్ దగ్డే, లక్ష్మణ్. దళితానంద, శ్రీకాంత్ దగ్డే, కపిల్ దగ్డే, ప్రసన్నజిత్ హెమ్లె తదితరులు ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల, డిసెంబర్ 6 : పలు గ్రామాల్లో బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు గ్రామస్తులు ఘన నివాళులర్పించారు. ఓలాలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఖనీష్ ఫాతిమా మాట్లాడుతూ హరిజన, గిరిజనులు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని పేర్కొన్నారు. నాయకులు పాల్గొన్నారు.

బాసరలో..

బాసర, డిసెంబర్ 6 : మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొటారి భూమన్న, నాయకులు సతీశ్, సంజీవ్, మహేశ్, శ్రీను, పద్మా రావు, దేవరావు, గంగన్న, ప్రసాద్, రమేశ్, శ్రీకాంత్, నగేశ్, అమోల్, తదితరులు న్నారు.

ముథోల్‌లో..

ముథోల్, డిసెంబర్ 6 : ముథోల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు తాటివార్ రమేశ్, పోతన్న, దశరథ్‌తో పాటు సంఘం సభ్యులు ఉన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, డిసెంబర్ 6 : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అడ్వాల పద్మ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్ని గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఆలయ అభివృద్ధినిఎమ్మెల్యే రామారావుకు వివరిస్తున్న ఈవో

బాసర, డిసెంబర్ 6 : బాసర సరస్వతి అమ్మవారిని బుధవారం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనను అధికారులు ఘనంగా స్వాగతించారు. సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై ఈవో విజయరామారావును పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ముథోల్, డిసెంబర్ 6 : మండలంలోని మచ్కల్ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో సురేశ్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేయాలని సూచించారు. అలాగే వారికి ఆట వస్తువులు కల్పించాలన్నారు. ఈయన వెంట ఏపీవో శిరీషతో పాటు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

నాటిన మొక్కలను కాపాడుకోవాలి

తానూర్, డిసెంబర్ 6 : హరితహారంలో నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా పంచాయతీ అధికారి శ్రీలత పేర్కొన్నారు. బుధవారం మహాలింగి గ్రామాన్ని సందర్శించి నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యదర్శులు గ్రామాలలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీవో మోహన్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకుడు పోశెట్టి పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతున్న డీపీవో శ్రీలత

దేగాం కాంప్లెక్స్ సమావేశం

భైంసా, డిసెంబర్, 6 : మండలంలోని దేగాం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఎంవో నర్సయ్య తొలి మెట్టు అమలు విధానం, ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పాఠశాలలోని తరగతులను పర్యవేక్షించారు. కాంప్లెక్స్ సీపీడీ మెంబర్ వనజ, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఆర్పీలు హన్మండ్లు, నరేశ్, సీఆర్పీ పోతన్న పాల్గొన్నారు.

కనీస సామర్థ్యాలు గుర్తించాలి

ముథోల్, డిసెంబర్ 6 : విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను గుర్తించాలని ఎంఈవో మైసాజీ అన్నారు. ముథోల్ మండలంలోని ఉపాధ్యాయులకు సముదాయ సమావేశాన్ని నిర్వహించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సమావేశంలో 50 శాతం ఉపాధ్యాయులకు తొలిమెట్టుపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఏఎంవో నర్సయ్య, ఆర్పీ వనజ ఉన్నారు.

మాట్లాడుతున్న నర్సయ్య

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్

మండల ప్రత్యేక సమావేశం

సోన్, డిసెంబర్ 6 : మండల కేంద్రం లోని బుధవారం మండల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జడ్పీ సీఈవో సుధీర్ కుమార్ హాజరై మాట్లాడారు. పల్లె ప్రగతి పనులను పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో పనులు పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ఎంపీవో కలీం, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

దిలావర్‌పూర్ డిసెంబర్ 6 : మండలంలోని బన్సపల్లి గ్రామంలోని రైతు సక్కారాం చెందిన బర్రె బుధవారం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. గ్రామ శివారులోని 11 కేవీ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి బర్రె అక్కడిక్కడే మృతి చెందింది. దీని ధర రూ. 80 వేల వరకు ఉంటుందని రైతు తెలిపారు. అనంతరం మండల పశువైద్యాధికారి నందకుమార్ పంచనామా నిర్వహించారు.